# బీమాతో ధీమా



చెక్కులు అందిస్తున్న అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్

కొండపాక(కుకునూర్‌పల్లె)1: ప్రతి ఒక్కరూ బీమా పాలసీ తీసుకోవాలని బీమాతో జీవితాలకు దీమా ఉంటుందని అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. సోమవారం కొండపాక మండలకేంద్రంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ఇండియా, డీసీసీబీ సంయుక్తంగా నిర్వహించిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక క్రమ శిక్షణ కలిగిన కుటుంబాలు ఉన్నత స్థాయికి ఎదుగుతాయన్నారు. మహిళలు పొదుపుతో అత్యవసర సమయంలో కుటుంబానికి ఆసరాగా నిలుస్తారన్నారు. ఆర్థిక స్వావలంబనకు మహిళలు, యువత ముందుకురావాలన్నారు. ఇందుకు బ్యాంకులను ఆశ్రయించి రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలన్నారు. సైబర్ నేరగాళ్లు డబ్బులు దోచుకునే పన్నాగంలో బ్యాంకుల పేరుతో పంపే మెసేజ్‌లతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళా సంఘాలు బ్యాంకుల్లో రుణాలు పొంది పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారన్నారు. కార్యక్రమంలో ఫైనాన్షియల్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ రితీశ్‌పటేల్, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ కామేశ్వర్ రావు, ఏజీఎం శ్రీనివాస్, ఆర్‌బీఐ ఏజీఎం చేతన్‌గోరేకర్, ఎస్ఎల్‌బీసీ ఏజీఎం శ్రీహరి, డీసీసీబీ సీఈవో శ్రీనివాస్, ఎల్డీం మేనేజర్ హరిబాబు పాల్గొన్నారు.